www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 23, నవంబర్ 2025 పేజీలు:4



## సాట్స్ ఛైర్మన్ శివసేనారెడ్డిని

# వరించిన డీసీసీ పీఠం..

- మూడు నెలల ముందే చెప్పిన 'ఫోకస్ న్యూస్' కథనం
- పలువురు డీసీసీ ఆశావహుల ఆశలు గల్లంతు

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్/జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి)-నవంబర్ 23:

**ఏడాది కాలంగా వనపర్తి డిసిసి అధ్యక్ష పదవిని** చేజిక్కించుకోవాలనుకున్న ఆశావహుల ఆశలకు గండి పడింది. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ (సాట్స్), రంగారెడ్డి జిల్లా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న శివసేనారెడ్డికి అదనంగా వనపర్తి డీసీసీ బాధ్యతలు అప్పగిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ శనివారం రాత్రి నియామక ఉత్తర్వులు వెలువరించారు. పార్టీలో ఇతర పదవులు ఉన్న నాయకులకు డిసిసి ఇవ్వమని ప్రకటించిన అధిష్టానం సాట్స్ చైర్మన్‌తో పాటు రంగారెడ్డి జిల్లాకు ఇన్చార్జిగా ఉన్న శివసేనారెడ్డికి డిసిసిని కట్టబెట్టడంతో ఆయనకే మూడు పదవులు వరించినట్లయింది. వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన శివసేనారెడ్డి ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి వైఎస్సార్ సీపీలో, కాంగ్రెస్‌లో, నాగర్ కర్నూల్ పార్లమెంట్ యూత్ మిగతా 2లో..

---

## ఎస్పీ రావుల గిరిధర్ సేవలు

# ఎనలేనివి..

- అభిప్రాయం వ్యక్తం చేసిన పలువురు పోలీసులు, నేతలు
- శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానించి ఘన వీడ్కోలు

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 23:



**వనపర్తి జిల్లా ఎస్పీగా రావుల గిరిధర్ చేసిన సేవలు** చిరస్మరణీయమని పలువురు పోలీసు అధికారులు, రాజకీయ పార్టీల నేతలు, జర్నలిస్టులు అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సాధారణ బదిలీలలో భాగంగా ఎస్పి రావుల గిరిధర్ హైదరాబాద్‌లోని నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ ఆదర్శ్ సురభి, రాజకీయ నేతలు హాజరై ఎస్పీ సేవలను కొనియాడారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణ, ప్రజా భద్రతా అభివృద్ధి దిశగా అనేక సంస్కరణలు చేపట్టి జిల్లాలో శాంతి భద్రతల బలోపేతానికి ఎంతో కృషి చేశారని కలెక్టర్ మిగతా 2లో..



# సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డికి వరించిన డీసీసీ పీఠం

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడిగా, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా వివిధ హోదాల్లో పని చేస్తూ పార్టీలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. రాజకీయ రంగ ప్రవేశం నుండి స్థానికంగా బాధ్యతలు ఉన్నప్పటికీ రాష్ట్ర రాజధానిపైనే శివసేనారెడ్డి మక్కువ చూపటంతో ఆయనకు క్షేత్రస్థాయిలో పెద్దగా అవగాహన లేదనే అభిప్రాయం పార్టీ నాయకుల్లో వ్యక్తం అవుతుంటే మరికొందరు నాయకులు మాత్రం ఆయన కూడా చాకచక్యంతో పాత, కొత్త కలయికతో



సమన్వయం సాధిస్తున్నారని చెబుతున్నారు. కాగా డిసిసి ఎంపికలో బీసీలకు ప్రాధాన్యం లేకుండా క్యాబినెట్ హోదా నుంచి ఇప్పటివరకు కాంగ్రెస్ అన్ని రాష్ట్ర, నియోజకవర్గ, జిల్లాస్థాయి కీలక పదవులు ఒకే సామాజిక వర్గానికి దక్కాయనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో నెలకొన్నాయి. దీనికి తోడు ఏడాదిన్నర కాలం నుండి ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితంగా ఉన్న ఓ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాన్వాయ్ దిగివచ్చి తనకు డిసిసి తీసుకోమని విజ్ఞప్తి చేశారని ఇన్నాళ్లుగా చేసుకున్న ప్రచారం మైండ్ గేమ్ కోసమా.. లేక పార్టీపై పైచేయి సాధించేందుకు, క్రింది స్థాయి నాయకులను గ్రిప్‌లో పెట్టుకునేందుకు పన్నిన పన్నాగమా అని ఆ పార్టీలో భిన్న రకాలుగా చర్చ జరుగుతూ ఉండడం గమనార్హం. ఫోకస్ న్యూస్ కథనమే నిజమైందివనపర్తి డిసిసిపై కసరత్తు ప్రారంభమైన తొలినాళ్లలోనే అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు శివసేనారెడ్డికే డిసిసి పదవి దక్కుతుందని అప్పట్లో ఫోకస్ న్యూస్ పక్కా సమాచారంతో ప్రచురించిన కథనం నిజం కావడంతో "ఫోకస్ న్యూస్"పై కాంగ్రెస్ వర్గాల్లో విశ్వాసం పెరిగినట్లు అయింది.





## ఎస్పీ రావుల గిరిధర్ సేవలు ఎనలేనివి

(మొదటి పేజీ తరువాయి)

ఆదర్శ్ సురభి అన్నారు. జిల్లాకు పోలీస్ బాస్ అనే భావన లేకుండా అందరిలో కలిసిపోయి సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజలను ఎంతో చైతన్యవంతులను చేశారని కేవలం 16 నెలల కాల వ్యవధిలోనే జిల్లాలో ప్రత్యేక గుర్తింపు తెచ్చారని పలువురు కొనియాడారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నార్కోటిక్స్ విభాగాన్ని ఏర్పాటు చేసి దానికి సమర్థులైన పోలీసు అధికారులను ఎంపిక చేసి బదిలీలు చేయడం జరిగిందని అందులో భాగంగానే ఎస్పీ రావుల గిరిధర్ సిన్సియారిటీని గుర్తించి ఆ శాఖకు బదిలీ చేసినట్లు తాను బలంగా నమ్ముతున్నానని డిఎస్పి వెంకటేశ్వరరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో చాలా మంచివారు ఉండడం వల్ల శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగలేదని జిల్లాలోని పోలీసు అధికారులను ఒక టీంగా ఏర్పాటు చేసి నేర పరిశోధనలో పైచేయి సాధించామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీ సతీమణి అపర్ణ, ఏఎస్పి వీరారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐలు కృష్ణయ్య, రాంబాబు, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస కుమార్, జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ల ఎస్సైలు, సిబ్బంది, నాయకులు లోక్నాథ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం చారి, రామ్ రెడ్డి, కోళ్ళ వెంకటేష్, శంకర్ గౌడ్, గంధం నాగరాజు, మీసాల రామన్న, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సేవ సంస్థల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ వాయిదా వేయాలి

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌తో ఎన్నికలు నిర్వహించాలి
- రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి రమేష్



తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-నవంబర్ 23:

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌తో కలిపి ఎన్నికలు నిర్వహించాలని, సర్పం చ్ ఎన్నికల షెడ్యూల్‌ను వెంటనే వాయిదా వేయాలని రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం డివిజన్ కేంద్రం లో విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ చందా మల్లయ్యతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సర్పంచ్ ఎన్ని కల షెడ్యూల్‌ను వాయిదా వేయాలని డిమాండ్ చేశా రు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించి బీసీల ఓట్లతో పీఠం ఎక్కి స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కేంద్రం నుండి రూ.3వేల కోట్లు మార్చిలోగా విడుదలైతాయనే సాకుతో ఎన్నికలు నిర్వహిస్తున్నారని, జూబ్లీహిల్స్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అనుకూలంగా ఉంటుందని ఎన్నికల్లో వెళ్తున్నారని అన్నారు.రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల అఖిల పక్షాన్ని ఏర్పాటు చేసి ఢిల్లీకి వెళ్లి రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టే విధంగా ఒత్తిడి తీసుకురావాలన్నారు. అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ 10శాతం రిజర్వేషన్లు కొద్ది రోజులోనే ఆమోదించుకున్న విషయం కేంద్ర ప్రభుత్వానికి తెలుసని గత 78 సంవత్సరాల నుండి అణగారి పోతున్న చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకుండా బడుగు బలహీన వర్గాల కు చెందిన కులాలు వారి జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో చట్టబద్ధత కల్పించాలన్నారు. ఈనెల 25న తొర్రూరు డివిజన్ కేంద్రంలో జరిగే ధర్నాను బీసీలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిద్దబ్బసి చైర్ పర్సన్ నాగవాణి, బీసీ నాయకులు కొత్తూరు రమేష్ ముదిరాజ్, డాక్టర్ కూరపాటి రాధిక,చల్లా సహదేవ్, దోనుక కుమారస్వామి,కొదునూరు సధాకర్, తల్లారి అశోక్, దోనక ఐలయ్య, సాదు రాములు, పినాక పాణి, పుప్పాల మధు, కుమార్, సోమన్న, బుర్రి సత్యనారాయణ, వల్లపు సందీప్ పాల్గొన్నారు.

### ‘ఛలో ఢిల్లీ.. హలో మాల’ సభను
## విజయవంతం చేయాలి

- మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ పిలుపు

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-నవంబర్ 23:

‘ఛలో ఢిల్లీ.. హలో మాల’ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో సభను విజయవంతం చేయాలని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆ సంఘం మండల అధ్యక్షుడు అనపర్తి నాగేష్ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్‌తో కలిసి మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా మతోన్మాద సంస్థల మనువాద, ఎజెండాకు పాలకులు తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకోవాలనే లక్ష్యంతో భారత రాజ్యాంగంపై వివిధ రూపాల్లో దాడి చేస్తున్నారని, రాజ్యాంగాన్ని సనాతనం పేరుతో మార్చాలని కుట్రలకు పాల్పడుతున్నారని, భారత పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ రోస్టర్ జీవో నెంబర్ 99 జీవో నెంబర్ 20 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పునః సమీక్షించాలని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి సైన్యం యువసేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గారు ఉపేందర్, మాల మహానాడు పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి ఎనమాల రాకేష్, తొర్రూర్ పట్టణ అధ్యక్షులు గారు అనిల్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బానాల సంజీవ తదితరులు పాల్గొన్నారు.






### చిన్ననాటి మిత్రుడు అకాల మరణం..
## తోటి మిత్రుల చేయూత

మాటేడు, తొర్రూర్ (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 23:

మాటేడు గవర్నమెంట్ పాఠశాలలో 2002 సంవత్సరం వరకు తమతోపాటు చదువుకున్న మిత్రుడు భూతం లింగయ్య అనారోగ్యం కారణంగా చనిపోయారు. మిత్రుడు చనిపోయిన విషయం తెలుసుకున్న తోటి మిత్రులు చాలా బాధపడుతూ.. మిత్రుడు కుటుంబానికి తమ వంతుగా ఎంతో కొంత సహాయం చేద్దామని, అందరూ కలసి రూ.20,000లు చనిపోయిన స్నేహితుడి కుటుంబానికి అందజేసి.. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 23 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న స్నేహానికి విలువనిచ్చి.. సహాయం చేసిన మిత్రులకు, లింగయ్య కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.మిత్రులలో ఎవ్వరికీ ఏ అపద వచ్చిన మేము ఉన్నాము అని ముందుకు వచ్చిన ఇలాంటి మిత్రులు ఉండడం చాలా సంతోషం.. ‘స్నేహానికన్న మిన్న.. లోకాన లేదురా..’ అని నిరూపించుకున్నారు.

# వర్షాలతో రైతులకు నష్టం- యువకుడు ఆర్థిక సాయం

## కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అన్న ఫౌండేషన్ చైర్మన్ శరత్ చంద్ర



నేటి ఫోకస్ న్యూస్ : వామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 23

అధిక వర్షాలతో పత్తి పంట సాగు చేసి నష్టపోయిన రైతులకు(కౌలుదారు) సదాశివపేట పట్టణానికి చెందిన తడకమళ్ళ కార్తీక్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు.ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో వెంకటపూర్ గ్రామానికి చెందిన పలువురి రైతులకు సన్మానించి,తోచిన ఆర్థిక సహాయాన్ని చేసి మనో ధైర్యాన్ని కల్పించారు.ఈ %స్త్ర%కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ యువ నాయకుడు కోడూరు శరత్ చంద్ర హాజరై మాట్లాడారు.అధిక వర్షాలతో పత్తి పంట నష్టపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను ప్రోత్సహించేందుకు,వారిలో మనో స్థైర్యాన్ని నింపేందుకు యువకుడు కార్తీక్ తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు.దివంగత తన తల్లి ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడమనేది తన సంకల్పమని చెప్పారు.ఈ సందర్భంగా కార్తీక్ తీసుకున్న చొరవను ప్రశంసించారు.ఈ చొరవ సమాజంలో ఉన్న ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు.కార్తీక్ సమాజానికి నిజమైన ప్రేరణ అని అభివర్ణించారు.రై%ట%తుల పట్ల తన కున్న ప్రేమను చాటుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ నాయకులు భరత్, సందీప్, సంగమేశ్వర్, సాయి సందీప్, తదితరులు పాల్గొన్నారు.



# యాపర్ల మాజీ సర్పంచ్ మందాడి రామకృష్ణారెడ్డి మృతి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

పెబ్బేరు మండలం యాపర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మందాడి రామకృష్ణారెడ్డి వయోభారంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. ఎన్టీఆర్ హయాంలో తెలుగుదేశం పార్టీ తరపున చురుకుగా కొనసాగుతూ గ్రామానికి సర్పంచ్ గా ఎన్నికై అవినీతి రహిత పాలన చేశాడని గ్రామస్తులు గుర్తు చేశారు. రామకృష్ణారెడ్డికి తన సతీమణి మరణించగా ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. వ్యవసాయమే ఆధారంగా జీవనం సాగించే ఆయనకు పశుపోషకులుగా మంచి పేరుంది. ఒంగోలు జాతి పశువులను పెంచి పోషించడంలో ఆయన ప్రముఖ పాత్ర వహించేవారు. గ్రామంలో అందరితో కలుపుగోలుగా ఉండే ఆయన వయో భారంతో మృతి చెందడం గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. రామకృష్ణారెడ్డిని కడసారి చూసేందుకు వనపర్తి మాజీ శాసనసభ్యులు రావుల చంద్రశేఖర రెడ్డి, అలంపూర్ మాజీ శాసనసభ్యులు రావుల రవీంద్రనాథ్ రెడ్డిలు హాజరై రామకృష్ణారెడ్డి పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుగ్గిళ్ళ రామ్ రెడ్డి పాల్గొన్నారు.





# పెద్ద రెడ్డి పెట్ గ్రామంలో మినరల్ వాటర్ ప్లాట్ శంకుస్థాపన

ఫోకస్ న్యూస్ : బా మీద రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 23

సంగారెడ్డి జిల్లా పూల్కల్ మండల్ పెద్ద రెడ్డి పెట్ గ్రామము ప్రియతమ రైతుబిడ్డ కష్టజీవి శ్రీ పోలీస్ సంగప్ప పటేల్ జ్ఞాపకార్థము కుమారులు పోలీస్ సతీష్, పోలీస్ నరేష్ స్వగ్రామము అయినటువంటి పెద్ద రెడ్డిపేట గ్రామంలో త్రాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని మినరల్ వాటర్ ప్లాంటును క్రీస్తుశేషులు సంగప్ప పటేల్, సతీమణి పోలీస్ అనసూజ చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కుమ్మరి లింగయ్య, ఎర్ర మల్లేశం, కోటి అనుమప్ప, సాకలి చంద్రయ్య, కుమ్మరి ఎల్లయ్య గ్రామ ప్రజలు పెద్దలు చిన్నలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు సాయినాథ్



ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 23

సదాశివపేట మండలం కంబాలపల్లి గ్రామంలోని అతి పురాతగాణమైన శ్రీ లక్ష్మి వెంకటేశ్వరా స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ కుటుంబ సభ్యులతో సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకుల మంత్రోచ్చారణ మధ్య ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొన్నారు. ప్రాంత ప్రజల అభ్యున్నతితో పాటు నియోజకవర్గ శాంతి, శ్రేయస్సు కోసం చింత సాయినాథ్ ప్రత్యేకంగా ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి తీర్థప్రసాదాలను అందజేశారు.సాయినాథ్ గ్రామ BRS పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షులుపెద్దగొల్ల ఆంజనేయులు, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీహరి ,గ్రామ శాఖ అధ్యక్షులు సుధీర్ రెడ్డి, వంగపల్లి మల్లేశం, చీమల దరి సుభాష్, గొల్ల కృష్ణ,



బుజంగం శ్రీశైలం అరవింద్, రవి జగదీష్ పంతులు తదితరులు ఉన్నారు

# మానవత్వం చాటుకున్న టిజిఐఐసి చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 23





8వ వార్డ్ హనుమాన్ నగర్ పర్యటనకు వచ్చిన సందర్భంలో మార్గ మధ్యలో బాపుజ్యోతిరావు పూలే బాలికల వసతి గృహం లో చదువుతున్న నారాయణ ఖేడ్ కు చెందిన చెన్న లక్ష్మీ 7వ తరగతి సెలవులు వచ్చిన తర్వాత తిరిగి స్కూల్ కు వెళ్ళను అని మొరాయిస్తున బాలికను బుజ్జగించి నీకు స్టడీ చైర్ మరియు ప్యాడ్ పరుపు తలగడ దుప్పట్లు రెండు బెడ్ షీట్,లు ఇప్పిస్తానని మాట ఇవ్వడం జరిగింది. నిర్మల జగ్గారెడ్డి ఆదేశాల మేరకు సదాశివపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, శరత్ చంద్ర, వాజిద్ కలిసి విద్యార్థిని లక్ష్మికి ఇవ్వడం జరిగింది.

# నేడు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం

## ఏపీఎం మహమ్మద్ పాషా

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 23

ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మండల పరిధిలోని గ్రామాల మహిళా సంఘాల సభ్యులకు నేడు చీరలను అందజేయనున్నట్లు ఏపీఎం మహబూబ్ పాషా తెలిపారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో మండలంలోని 28 గ్రామ ఐక్య సంఘాల్లో మొత్తం 7216 మంది మహిళలు



సభ్యులుగా ఉన్నారని, వారందరికీ చీరలు చేరుకున్నాయని ఆయన పేర్కొన్నారు.సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో నేడు చీరల పంపిణీ జరగనున్నట్లు తెలిపారు. చీరలు పొందేందుకు మహిళా సంఘాల సభ్యులు ఆధార్ కార్డు ప్రతిని తీసుకురావాలని మహమ్మద్ పాషా సూచించారు.



# మండలం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

### గిరిజన వర్గాలకు జిల్లా అధ్యక్ష పదవులు-

### ఆనందం వ్యక్తం చేసిన కార్యకర్తలు

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 23

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మహబూబాబాద్, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవులు గిరిజన వర్గాలకు చెందిన భూక్య ఉమా మురళి నాయక్, లకావత్ ధనవంతి లక్ష్మీనా రాయణ నాయక్‌లకు దక్కడం పట్ల పెద్దవంగర మండలం కాంగ్రెస్ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశానికి ప్రధాన అతిథిగా మహబూ బాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో శ్రమించిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు తప్పకుండా లభిస్తుందని తెలిపారు. రేపు జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో పెద్దవంగర మండలంలోని 26 గ్రామపంచా యతీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయాలు సాధించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు పన్నీరు వేణు, కనుకుంట్ల నరేష్, సుధాగాని రాంబాబు, ముద్రబోయిన ధనుంజయ్, ఏదునూరి రాములు, బొమ్మర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన ఎస్పీగా డా. శభరీష్ బాధ్యతల స్వీకారం

### పుష్పగుచ్ఛాలతో స్వాగతం

### అధికారులతో సమీక్ష

### కురవి విరభద్రస్వామి దర్శనం

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 23



మహబూబాబాద్ జిల్లాకు నూతనంగా నియమితులైన పోలీసు అధికారి డా. శభరీష్ ఆదివారం ఉదయం జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ములుగు జిల్లాలో ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఆయనను రాష్ట్ర ప్రభుత్వం మహబూబాబాద్ జిల్లా ఎస్పీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. బాధ్యతలు స్వీకరించడానికి వచ్చిన డా. శభరీష్‌ను, బదిలీపై ములుగు ఎస్పీ పదవి నుండి వెళ్లనున్న సుధీర్ రాంనాథ్ కేకన్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా పోలీస్ పరిధిలోని కీలక విభాగాల అధికారులతో సమావేశమై, చట్ట-వ్యవస్థపై సమీక్ష నిర్వహించారు. తరువాత నూతన ఎస్పీ కురవి భద్రకాళి సమేత విరభద్రస్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఆయనతో జిల్లా ప్రజలు, పోలీసు సిబ్బంది విశ్వాసంతో ముందుకు సాగుతారని అధికారులు అభిలాష వ్యక్తం చేశారు.

# దేవాలయ భూమిని పచ్చని ప్రకృతిని రోడ్డు పనులపేరుతో ధ్వంసం చేయడం నిలిపివేయాలి

### బిజెపి జిల్లా నల్గొండ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి



వేములపల్లి నవంబర్23(ఫోకస్ న్యూస్)

బీజేపీ వేములపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ ఆధ్వర్యంలో శెట్టిపాలెం గ్రామపంచాయతీ మీదగా వెళ్తున్న నాలుగు వం-సల రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పనులకు బిజెపి అడ్డు కాదు అని రోడ్డు పనులకు ప్రభుత్వ భూమి ఎంతో ఉన్నప్పటికీ కొండలను గుట్టలను స్థానిక వేణుగోపాల స్వామి దేవాలయ పచ్చని పరిసరాలను ధ్వంసం చేయడం అక్రమంగా చెట్లను రాళ్లను మట్టిని తరలించడం వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. స్థానికంగా నిర్మాణంలో ఉన్న దేవాలయ గుట్టను ధ్వంసం చేయడం పై వారు మండిపడ్డారు.తక్షణమే అన్యాక్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని రోడ్డు పనులను కొనసాగించాలని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుంటే రోడ్డుని వంక పెట్టుకుని వందల సంవత్సరాల నాటి చెట్లను తొలగించడం, అమ్ముకోవడం,పచ్చని చెట్లకు నిప్పు పెట్టడం ఇది దేనికి నిదర్శనం అని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రోడ్డు పనులు అక్రమాలపై దృష్టి సారించాలని లేనిపక్షంలో దేవాలయ మరియు పర్యావరణ పరిరక్షణ కోసం బిజెపి నల్గొండ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమని ఆయన హెచ్చరించారు. అనంతరం బిజెపి నాయకులు వేణుగోపాల స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బంటు సైదులు బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చల్లమల్ల సీతారాం రెడ్డి జవ్వాజి సత్యనారాయణ పెదమాం వెంకన్న ,జిల్లా నాయకులు జానకి రామ్ రెడ్డి మండల పార్టీ ముఖ్య నాయకులు నిమ్మల జానారెడ్డి పెదమాం ప్రసాద్, చక్కని ఉపేందర్ మాతంగి ప్రభాకర్,ఇరుగుదిండ్ల నరేష్ మల్లికంటి సైదయ్య, కేతనపల్లి భూపాల్ రెడ్డి, మొదల అశోక్,ఈట మహేష్,ఆలకుంట్ల మహేష్, సతీష్, రవి,వీరస్వామి, వెంకన్న,మహేందర్, తదితరులు పాల్గొన్నారు

# గీత కార్మికుల పెండింగ్ ఎగ్రేషియా వెంటనే విడుదల చేయాలి



### నవంబర్ 28న జరిగే గీతన్నల రణభేరికి హాజరవ్వాలంటూ పిలుపు

### కేజీకేఎస్ మండల అధ్యక్షుడు చంద్రమౌళి గౌడ్

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 23

గీతా కార్మికులకు రావలసిన పెండింగ్ ఎగ్రేషియాను ప్రభుత్వం తక్షణం చెల్లించాల్సిందిగా కల్లు గీత కార్మిక సంఘం (కేజీకేఎస్) మండల అధ్యక్షుడు అనపురం చంద్రమౌళి గౌడ్ అభ్యర్థించారు. గంట్లకుంట గ్రామంలో గీతన్నల రణభేరి మహాసభ పోస్టర్‌ను మండల కార్యదర్శి ఎరుకల సమ్మయ్య గౌడ్, గ్రామ గౌడసంఘం అధ్యక్షుడు బండి లచ్చయ్యతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన%ౌ% ఈ నెల 28న సూర్యాపేటలో జరగనున్న గీతన్నల రణభేరి మహాసభకు ప్రతి ఇంటి నుంచి ఒకరు, ప్రతి గ్రామం నుంచి ఒక వాహనం తప్పకుండా వస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల కుటుంబాలు ఆధారపడి ఉన్న కల్లుగీత వృత్తిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం గీతా కార్మికులకు ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేదని ఆక్షేపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఎగ్రేషియాను పది లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. వృత్తి నిర్వహణలో ప్రమాదాలు తలెత్తకుండా ప్రతి గీతన్నకు కాటమయ్య రక్షణ కిట్లను తక్షణమే అందించాలన్నారు. అదనంగా, నీరా%-%తాటి ఉత్పత్తుల ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే గీతా కార్మికులకు స్థిరమైన ఉపాధి లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘ నాయకులు మల్లయ్య, యాదగిరి, కుమార్, వెంకన్న, శ్రీనివాస్, మహేష్, చరణ్, వెంకటసోమలు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవంగర మండలంలో సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 23

మండల పరిధిలోని 26 గ్రామాలు, తండాలకు సంబంధించిన సర్పంచ్ రిజర్వేషన్లను అధికారులు తాజాగా ప్రకటించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల వారీగా సామాజిక వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఖరారుచేసినట్లు మండల అభివృద్ధి కార్యాలయం వెల్లడించింది. ఓసీ మహిళా కేటగిరిలో పెద్దవంగర, చిన్నవంగర, ఉప్పరగూడెం గ్రామాలకు రిజర్వేషన్లు కేటాయించారు. జనరల్ (ఓసీ) కేటగిరీలో అవుతాపురం, కొరిపల్లి, పోచారం గ్రామాలు నిలిచాయి. ఎస్సీ మహిళా కేటగిరిలో చిట్యాల, ఎస్సీ జనరల్ కేటగిరిలో వడ్డెకొత్తపల్లి, పోచంపల్లి గ్రామాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. బీసీ జనరల్ కేటగిరిలో కాన్వాయిగూడెం, బొమ్మకల్లు, బీసీ మహిళ కేటగిరిలో గంట్లకుంట గ్రామం నిలిచింది.

ఎస్టీ జనరల్ కేటగిరిలో లొట్లబండ తండా, బంగారు చెలిమి తండా, బావోజీ తండా, రామచంద్రు తండా, రాజ్మాన్ సింగ్ తండా, టీక్యా తండా, కాండ్యా తండాలు చోటుచేసుకున్నాయి. ఎస్టీ మహిళా కేటగిరిలో ఒంపు తండా, మోత్యా తండా, జయరాం తండా, పడమటి తండా, బొత్తల తండా, రెడ్డికుంట తండా, రామోజీ తండాలకు రిజర్వేషన్లు కేటాయించారు. రిజర్వేషన్ల ప్రకటనతో గ్రామాల్లో రాజకీయ చర్చలు చురుగ్గా జరిగుతున్నాయి. సర్పంచ్ అభ్యర్థుల సమీకరణాలు, స్థానిక నాయకత్వ మార్పులు, కొత్త ముఖాల ప్రవేశం వంటి అంశాలపై ప్రజల్లో ఆసక్తి నెలకొంది. అధికారులు విడుదల చేసిన రిజర్వేషన్ల జాబితాతో సంబంధిత గ్రామాల్లో ఎన్నికల వేడి మరింతగా పెరిగే అవకాశం కనిపిస్తోంది.